# నాగోబా ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

ఇంద్రవెల్లి, డిసెంబర్ 10 : ఆదివాసీల ఆరాధ్య దైవమైన కెస్లాపూర్ నాగోబా ఆలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం సాయంత్రం నాగోబా ఆలయాన్ని సందర్శించి ఆలయంలో పూజలు నిర్వహించారు. కెస్లాపూర్, ముత్నూర్, ఇంద్రవెల్లి గ్రామాలకు చెందిన ఆదివాసీలతోపాటు దళితులు, గిరిజనేతరుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హరతి పట్టి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు తిలకం దిద్దారు. అనంతరం కెస్లాపూర్ నుంచి భారీ ర్యాలీలో ముత్నూర్‌కు చేరుకొని ముత్నూర్‌లోని కుమ్రంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి అమరవీరుల స్థూపం వద్దకు చేరుకొని అమరవీరులకు నివాళులర్పించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగ్‌నాథ్, వెంకట్‌రావ్‌పటేల్, ఆనంద్‌రావ్, విష్ణు, జితేందర్, జహీర్, ఎండీ మసూద్, నాగోరావ్, వెంకట్‌రావ్, ఎండీజునైద్, తదితరులు పాల్గొన్నారు.


నాగోబా ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బోజ్జుపటేల్


ఆరోగ్యశ్రీ పథకం పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

# పేదలకు రూ. 10 లక్షల కార్పొరేట్ వైద్యం

ఖానాపూర్ టౌన్, డిసెంబర్ 10 : ఆరోగ్యశ్రీ పరిమితి రూ. 10 లక్షలకు పెంచడం వల్ల పేదలకు లబ్ధిచేకూరుతుందని వైద్యాధికారులు, నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానలో ఆరోగ్యశ్రీ పథకం పోస్టర్లు ఆవిష్కరించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం, ఎంపీడీవో బాల మల్లేశ్, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, అధికారులు కిశోర్ నాయక్, దొనికెని దయానంద్, నిమ్మల రమేశ్, జంగిలి శంకర్, గుగ్లావత్ రాజు, మడిగెల గంగధర్, కడార్ల గంగ నర్సయ్య, షబ్బీర్ పాషా, అమానుల్లా ఖాన్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ హక్కుల సాధనకు కృషి చేయాలి

ఉట్నూర్ రూరల్, డిసెంబర్ 10 : ప్రతి ఒక్కరూ మానవ హక్కుల సాధనకు కృషి చేయాలని యాక్షన్ ఎయిడ్ హెచ్‌ఆర్డీ మర్సుకోల తిరుపతి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని లక్కారం గ్రామంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాయకులు అర్కిల్ల కేశవ్, కాత్లే హుస్సేన్‌రావు, దుర్గయ్య, హరి, జాదవ్ సీతా రాం, కుడిమెత శంకర్ పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం


నిర్మల్ టౌన్, డిసెంబర్ 10 : నిర్మల్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నుంచి ప్రజావాణి కార్యాక్రమం నిర్వహిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ తెలిపారు. ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తామని తెలిపారు. అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు. సోమవారం నుంచి తిరిగి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున ప్రజలు తమ అర్జీలను కలెక్టర్ కార్యాలయంలో అందించుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డ్రైవర్ నిజాయితీ

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 10 : ఆర్టీసీ బస్సుల్లో మర్చిపోయిన నగదుతో కూడిన బ్యాగును డ్రైవర్ అందజేసి నిజాయితీని చాటుకున్నాడని నిర్మల్ ఆర్టీసీ అధికారులు తెలిపారు. శనివారం నిర్మల్ – హైదరాబాద్‌కు బయల్దేరిన సూపర్ లగ్జరీ బస్సులో అభినవ్ రెడ్డి ఓ బ్యాగును మర్చిపోయి జేబీఎస్‌లో బస్ దిగాడు. డ్రైవ్ బ్యాగును పరిశీలించగా బ్యాగులో ఉన్న సెల్‌ఫోన్ ఆధారంగా ప్రయాణికుడిని పిలిచి ఆదివారం బ్యాగును అందించారు. బ్యాగులో రూ.50 వేల నగదు, ఫోన్ ఉంది. డ్రైవర్ షాకీర్ అలీని అధికారులు అభినందించారు

## అయ్యప్ప పడిపూజ

కుంటాల, డిసెంబర్ 10 : మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో అయ్యప్ప పడిపూజ ఘనంగా జరిగింది. గురుస్వామి జక్కని గజేందర్, దోనిగాం సంతోష్, బోగ ప్రవీణ్, అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.


అభిషేకం చేస్తున్న అయ్యప్ప భక్తులు

# పలు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరం

మామడ, డిసెంబర్ 10 : మండలంలోని మారుమూల రచ్చకోట, మల్కాపూర్, బురదపెల్లి గ్రామాల్లో డా.అప్పాల కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా.కావేరి జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మందులను అందజేశారు. అనంతరం గ్రామాల్లోని 60 కుటుంబాలకు స్వెట్టర్లు, దుప్పట్లు, దుస్తులు, పండ్లు దివ్యాంగులకు వీల్‌చైర్ పంపిణీ చేశారు. డా.అప్పాల కావేరి ఫౌండేషన్ అధ్యక్షుడు, సీనియర్ పిల్లల వైద్య నిపుణుడు డా.అప్పాల చక్రధారి, ఫిజీషియన్ డా.శ్రీనివాస్, మైస అరవింద్, చరిత్ర పరిశోధకుడు తుమ్మల దేవ్‌రావు ఉన్నారు.

**పెంబిలో..**

పెంబి, డిసెంబర్ 10 : మండలంలోని మారుమూల గిరిజన గ్రామం బుర్కలెకి గ్రామంలో కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం పలువురికి దుప్పట్లు, స్వెట్టర్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కావేరి ఫౌండేషన్ చైర్మన్ అప్పాల చక్రధారి, సభ్యులు దేవ్‌రావు, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పెంబి : దుప్పట్లు అందజేస్తున్న కావేరి ఫౌండేషన చైర్మన్

## సేవాలాల్ సేవలో జడ్పీ చైర్మన్


పూజలు చేస్తున్న జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్ధన్

ఉట్నూర్, డిసెంబర్ 10 : మహారాష్ట్రలోని వాసీం జిల్లాలోని శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ఆదివారం జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్ధన్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవిభక్త శేఖర్ మహారాజ్ బాబుసింగ్ ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండి రైతులకు లాభాలు గడించాలని కోరారు. ఆయన వెంట ప్రేమ్ సేవాలాల్ ధర్మ ప్రచారక్ పరుశురాం నాయక్, కార్యకర్తలు ఉన్నారు.

## నూతన కార్యవర్గం

నిర్మల్ టౌన్, డిసెంబర్ 10 : తెలంగాణ ముస్లిం ఎంప్లాయీస్ ఉద్యోగుల నిర్మల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. సంఘం అధ్యక్షుడిగా జావిద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శిగా ఇంతియాజ్ అహ్మద్, ఆర్థిక కార్యదర్శిగా మహ్మద్ మైజొద్దీన్, అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంఏ మతిం, ఉపాధ్యక్షులుగా లయక్ అలీ, ఇర్ఫాన్ అలీ, గౌసొద్దీన్, అబ్దుల్ ఖురేశ్, అలీ సుల్తానా, సంయుక్త కార్యదర్శులుగా సాహిద్ అహ్మద్, ముక్తార్ ఫారూఖీ అలీ, మహిళా జాయింట్ కార్యదర్శిగా అలీమా ఫాతిమా, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఇర్ఫాన్ షేక్, అడ్వయిజర్‌గా నజీర్ ఖాన్‌ను ఎన్నుకున్నారు.


బాధిత కుటుంబానికి చెక్కును అందిస్తున్న పీఆర్టీయూ నాయకులు

## బాధిత కుటుంబానికి రూ. లక్ష సాయం

సోన్, డిసెంబర్ 10 : నిర్మల్ మండలం అనంతపేట్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు మురళి కుటుంబానికి రూ. లక్ష ఆర్థిక సాయం అందించినట్లు పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు నరేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి రమణారావు తెలిపారు. మురళి అకాల మృతి పీఆర్టీయూ సంఘానికి తీరని లోటని ఆ కుటుంబానికి సంఘం అండగా ఉంటుందని తెలిపారు. నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రమేశ్‌రెడ్డి, మోహన్, సంజీవ్‌రావు, శంకర్, గజ్జారాం, కృష్ణ, రవీందర్, నరేందర్, బాపు, మన్మద్‌రెడ్డి పాల్గొన్నారు.

## జన జాగరణ మహాసభకు ఆదివాసీ నేతలు


సభా వేదికపై ఉన్న వివిధ రాష్ట్రాల ఆదివాసీ నాయకులు

ఉట్నూర్ రూరల్, డిసెంబర్ 10: అస్సాం రాష్ట్రంలోని హోజయ్ జిల్లా, బరుహుల గ్రామంలో శని, ఆదివారం నిర్వహించిన గోండ్వానా జనజాగరణ మహాసభలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, ఉట్నూర్‌కు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఆదివాసీ నాయకులు, పెద్దలు, ప్రజలు హాజరై వారి సాంప్రదాయ వృత్తులు, పాలన, చరిత్ర వంటి వాటిపై అవగాణ కార్యక్రమాలు నిర్వహించారని రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విషంరావు అన్నారు. కోయ పున్నేం రాష్ట్ర అధ్యక్షుడు అర్క మానిక్‌రావు, ప్రధాన కార్యదర్శి ఆత్రం ఆనంద్‌రావు, కుమ్రం భీం మనవడు సోనేరావు, రాచకుండ స్వామి, పంద్రం జాలింషావ్, కోట్నాక్ కోసేరావు, మెస్రం భూపతి, ఆత్రం ప్రణయ్‌కుమార్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ముథోల్, డిసెంబర్, 10 : 1991–1992 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 31 ఏళ్ల తర్వాత ఆదివారం ముథోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి ఒక చోట చేరారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం అందరూ ఒకరికొకరు అప్యాయంగా పలకరించుకుంటూ గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. గురువులు రమేశ్ కొండూ, ఆర్ సత్తయ్య, జానకీరామ్, కిషన్ శాస్త్రి, విట్టల్, ఈవీఎస్ రెడ్డి, దేవగౌడ్, ఆకుల మురళీగౌడ్ పాల్గొన్నారు.


ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

## మాల మహానాడు కార్యవర్గం

దస్తురాబాద్, డిసెంబర్ 10 : దస్తురాబాద్ మాల మహానాడు మండల కమిటీని ఆదివారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు పంబాల రాజేందర్, కార్యద్శిగా మామిడి ప్రవీణ్, ఉపాధ్యక్షుడు సింగిరి తిరుపతి, మండల యువజన సంఘం అధ్యక్షుడు నీరటి గంగరాజును ఎన్నుకున్నారు. నాయకులు ఈదుల ప్రదీప్, దాసరి రాజన్న, పంబాల రమేశ్ పాల్గొన్నారు.

## మాలల హక్కుల కోసం ఉద్యమిద్దాం

నిర్మల్ టౌన్, డిసెంబర్ 10 : మాలల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దామని మాలల హక్కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు డీ లక్ష్మణ్ అన్నారు. నిర్మల్‌లోని బుధవార్‌పేట్ మాల సంక్షేమ భవనంలో జిల్లా కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డొంగ్ర లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా రఘునందన్, ప్రధాన కార్యదర్శిగా రవీందర్, కోశాధికారిగా రవీందర్, గౌరవ సలహాదారులు సాంబయ్యను ఎన్నుకున్నారు.